idlebrain.com

Search

**Telugu Association of London 9th Ugadi Celebrations**

**You are at idlebrain.com > NRI community >**




**Follow Us**







To feature your NRI communty news in idlebrain.com, please mail us at hijeevi@gmail.com

19 April 2013
Hyderabad

# TAL 9th Ugadi Celebrations

తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ (తాల్) 9వ ఉగాది వేడుకలు లండన్లోని స్థానిక రెడ్ బ్రిడ్జి టౌన్ హాల్ లో 13-ఎప్రిల్-2013 న రంగ రంగ వైభవంగా జరిగినవి. ఈ వేడుకలలో పాలు పంచుకొని తెలుగు భాష సంస్కృతిని తెలుగుదనాన్ని కొన్ని వందలమంది తెలుగు ప్రజలు వారి వారి కుటుంబాలతో ఇంగ్లాండ్, వేల్స్, స్కాట్లాండ్, ఐర్లాండ్ మరియు యూరోప్ దేశాలనుండి తరలి వచ్చి అజరామరంగా ఆనందడోలికల్లో మునిగితేలారు.

ఈ సందర్భంగా ప్రముఖ సినీ సంగీత దర్శకులు ఆర్. పి. పట్నాయక్, ప్రముఖ సినీ నేపథ్య గాయని గీతా మాధురి మరియు ప్రముఖ మిమిక్రి & వెంట్రిలాక్విస్ట్ ఫణిమాధవ కస్తూరి ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. స్థానిక కళాకారులు స్వాతిరెడ్డి, మౌనిక, యాంకర్లు ఫిరోజ్ & పార్వతి కళాత్మకమైన శైలి లో ప్రేక్షకులను అలరించారు. వీరే కాకుండా సుమారు 50 మంది స్థానిక కళాకారులు కార్యక్రమాన్ని రక్తికట్టించారు.

ఈ సందర్భంగా ప్రతిష్టాత్మకమైన తాల్ విశిష్ట కళా పురస్కారం (TAL Cultural Excellence Award) ప్రముఖ సినీ సంగీత దర్శకులు ఆర్. పి. పట్నాయక్ కు ప్రధానం చేసారు. ఈ అవార్డ్ ని అంతకు ముందు నందమూరి బాలకృష్ణ, గోరేటి వెంకన్న, ధర్మవరపు సుబ్రహ్మణ్యం, పద్మశ్రీ బ్రహ్మనదం లాంటి ప్రముఖ తారలు పొందిఉన్నారు. ఈ పురస్కారం తనకు దక్కటం ప్రేక్షకుల హృదయస్పందనగా తాను భావిస్తున్నానని అలాగే ప్రవాసాంధ్రులు తనతో పంచుకున్న ప్రేమానురాగాలు చిరస్మరణీయం అని అన్నారు. సినీ గాయని గీతా మాధురి, మిమిక్రి కళాకారుడు ఫణి మాధవ్ కస్తూరి కి తాల్ ఉగాది సాంస్కృతిక పురస్కారాలను (TAL Cultural Appreciation Award) ప్రదానం చేసారు.

తాల్ ప్రతి సంవత్సరం ఇచ్చేటువంటి జీవితకాల సాఫల్య పురస్కారం (Lifetime Achievement Award) ఈ సంవత్సరం ఎన్నో వైద్యసేవలను అందించిన డా. గూడూరు గోపాలరావు, OBE గారికి బ్రిటీష్ పార్లమెంట్ సభ్యులు మైక్ గేప్స్, తాల్ తాత్కాలిక చైర్మన్ మహేష్ కుమర్ చదలవాడ, వ్యవస్థాపక అధ్యక్షులు డా. రాములు దాసోజు, మాజీ చైర్మన్ శ్రీధర్ వనం, ప్రస్తుత ట్రస్టీలు సుర్య కందుకూరి, సంజయ్ భైర్రాజు, శ్రీమతి. ధర్మావతి నిష్టల, డా. హరిప్రసాద్ కుటుంబకం, రాజ్ రెడ్డి మైకల, సెక్రెటరిలు గణేష్ పాల, రవి సబ్బ, వంశీమోహన్ సింగలూరి, డా. కిరణ్ ముమ్మనేని, బాలాజి కల్లూర్, శంకర్ దేవరశెట్టి సమక్షంలో ప్రదానం చేయడం జరిగింది.

ఉగాది 2013 వేడుకలను ఎందరో కార్యకర్తలతో కలిసి ఇంత విజయవంతంగా నిర్వహించినందుకు తాల్ సీనియర్ సభ్యులు, కన్వీనర్ రవికుమార్ రెడ్డి మోచెర్ల మరియు సత్యేంద్ర పగడాల ను అందరు ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా మా తెలుగు సంచికను శ్రీమతి హేమ మాచెర్ల, వాసిరెడ్డి నవీన్ గార్ల సంపాదకీయ నేతృత్వంలో ఆవిష్కరించారు.

ఇంకా హైదరాబాద్ నుండి వచ్చిన 10TV ఈ కార్యక్రమాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రత్యక్ష ప్రసారం చేయడం జరిగింది. తెలుగువాణి రేడియో ప్రసారాలు చేసింది. ప్రత్యేకంగా వండిన రుచికరమైన తెలుగు ఉగాది భోజనం అందరిని ఎంతగానో నోరూరా ఆనందింపచేసింది.

ఇంగ్లాండ్ ప్రధాని డేవిడ్ కామరూన్, ఉప ప్రధాని  నిక్ క్లెగ్గ్, సాంస్కృతిక మంత్రి ఎడ్ వాజి, ఆంధ్రప్రదేష్ గవర్నరు E.S.L. నరసింహన్, ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు, సాంస్కృతిక మంత్రి వట్టి వసంత కుమార్, అధికార భాషా సంఘం అధ్యక్షులు మండలి బుద్ధ ప్రసాద్, కేంద్ర పర్యాటక మంత్రి కే. చిరంజీవి గార్లు వారి వారి ప్రత్యేక సందేశాలలో తాల్ సుమారు దశాబ్ద కాలం నుండి తెలుగు ప్రజల కోసం లండన్ లో చేస్తున్న సేవలను కొనియాడారు.

Like 165,544 people like this. Sign Up to see what your friends like.

Add a comment...

Comment

Facebook social plugin















Privacy Policy | Disclaimer | Copyright 1999 - 2013 Idlebrain.com. All rights reserved